క్లుప్తంగా

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పెద్దపల్లిరూరల్: వానాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశమున్న దృష్ట్యా ప్రతీఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌ను ఆదేశించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెడికల్ సిబ్బందితో మంగళవారం సమావేశమై పలు సూచనలు చేశారు. కూరగాయల మార్కెట్ ఆవరణను శుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లు, డ్రైనేజీల్లో చెత్తవేసే వారి నుంచి జరిమానా వసూలు చేస్తామన్నారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శ్రావణ్, మమత, ప్రోగ్రాం అధికారి వాణిశ్రీ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.

బీజేపీ కాలనీ నూతన కమిటీ నియామకం

యైటింక్లయిన్‌కాలనీ: బీజేపీ యైటింక్లయిన్ కాలనీ పట్టణ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మంగళవారం ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఆకుల కుమార్‌గౌడ్, క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, మౌనిక, సావిత్రి, రాజేశంతో పాటు నలుగురు కార్యదర్శులను, కోశాధికారి సాయి ప్రణీత్‌తో పాటు 45 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు ఆకుల శశికుమార్ తెలిపారు. సీనియర్ నాయకులు మూకిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలి

ధర్మారం: తొమ్మిది నెలలుగా బకాయిపడిన వేతనాలను చెల్లించాలని కోరుతూ గోపాల మిత్ర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ముదిరాజ్‌ను మంగళవారం గోపాలమిత్రలు కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గోపాలమిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారబోయిన రవీందర్‌తో పాటు సంఘం నాయకులు కలిశారు. వారి సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 25ఏళ్లుగా గోపాలమిత్రలుగా పనిచేస్తున్న తమ సేవలను దృష్టిలో ఉంచుకుని పశుసంవర్ధకశాఖలో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. వేతనాలు ప్రతీనెల విధిగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. సంఘం నాయకులు సిరవేణి తిర్మల రాజేశం, శ్రీనివాస్‌గౌడ్, నాగయ్య, వెంకటేశ్ గౌడ్, గోపాల్, నిరంజన్, రవి మాషప్ప, వెంకట్, సతీశ్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వనమహోత్సవం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీకాలేజీ ఆవరణలో మంగళవారం విద్యార్థులు, అధ్యాపకులు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మురళి, నారాయణ, ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారి శ్రీలత, పురుషోత్తం మారుతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సహాయక వంట మనిషి కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో మహేశ్‌కుమార్ తెలిపారు. రెండు పోస్టులకు గాను పదో తరగతి ఉత్తీర్ణత పొంది 18ఏళ్లు నిండిన మహిళా అభ్యర్థుల నుంచి 26 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌కు దరఖాస్తు అందించాలని సూచించారు.

విద్యను వ్యాపారం చేస్తున్న స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖనిటౌన్: అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న ప్రయివేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, నాయకులతో కలిసి మంగళవారం పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజుల పేరిట పిల్లల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు మాతంగి సాగర్, ధనాల దినేశ్, ప్రణీత్, శివ, అరవింద్, అభిలాష్ పాల్గొన్నారు.

రైతుభరోసాతో రైతుల్లో నూతనోత్సాహం

ఓదెల: ప్రభుత్వం మంజూరు చేసిన రైతుభరోసాతో రైతుల్లో నూతనోత్సాహం నెలకొందని పొత్కపల్లి సొసైటీ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొత్కపల్లి రైతువేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 14వేల రైతులకు రూ.15కోట్లు జమయ్యాయన్నారు. ఏవో భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ఏఈవోలు కిరణ్, మౌనిక, సంధ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



రైల్వేకాలనీలో కోతుల బెడద

రామగుండం: కోతుల నుంచి రామగుండం కార్పొరేషన్ ప్రజలకు విముక్తి కల్పించేందుకు రూ.10లక్షలతో టెండర్ వేసి కోతులకు కళ్లెం వేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వారంరోజుల క్రితం కొంతమేర కోతుల బాధ తగ్గినప్పటికీ రెండు రోజులుగా మళ్లీ బీభత్సం సృష్టిస్తుండడంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రామగుండం రైల్వేస్టేషన్ పరిసరాలు, రైల్వేకాలనీ, అక్బర్‌నగర్, శివాజీనగర్, ఎస్టీకాలనీ తదితర కాలనీల్లో కోతులు మందలుగా సంచరిస్తున్నాయి. దీనిపై మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ సత్వరమే స్పందించి రైల్వేస్టేషన్ పరిధిలో పలుచోట్ల కోతులను బెడద తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



రహదారి ఇలా.. వెళ్లేదెలా?

మంథనిరూరల్: ఇసుక లారీల రాకపోకలతో ప్రధాన రహదారులు ధ్వంసమై అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మంథని మండలం ధర్మారం నుంచి బిట్టుపల్లి వరకు ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఆ రహదారిపై వెళ్లేందుకు జంకుతున్నారు. వర్షం కురిస్తే గుంతల్లో నీళ్లు చేరి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు కనీసం రహదారికి తాత్కాలిక మరమ్మతు చేపట్టడం లేదు. ప్రాణనష్టం జరగకముందే అధికారులు స్పందించి రహదారికి మరమ్మతు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.



తారు.. జర వేయండి సారూ

జూలపల్లి: మండల కేంద్రంలోని బాలికల వసతి గృహం ఎదుట రోడ్డు మరమ్మతుకు గురైందని రెండేళ్ల క్రితం కంకర పోసి చదును చేశారు. తారు వేయక పోవడంతో వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు వెంట ఉన్న ఇంటి యజమానులు వాపోతున్నారు. అధికారులు వెంటనే తారు వేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

జ్యోతినగర్: పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆదేశించారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీ, మేడిపల్లి సెంటర్‌లో వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శ్రీజ్యోతి, శ్రీసరస్వతి, వెన్నెల మహిళా సమాఖ్యలు, రామగుండం పట్టణ సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణకాలనీ, అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్, ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని మహిళా భవన్‌లో నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తడి, పొడి చెత్త వేరు చేసి అందించడం, ప్లాస్టిక్ నిషేధం, దోమల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, మెప్మా టీఎంసీ మౌనిక, సీవో శ్వేత, ఆర్పీలు, ఓబీలు పాల్గొన్నారు.

పెద్ద మోరీలో పూడిక తొలగింపు పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..



జేసీబీతో పూడిక తొలగిస్తున్న సిబ్బంది

రామగుండం: పట్టణంలోని పెద్ద మోరీలో నిండిపోయిన తుంగ, గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలను తొలగించే ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 15న సాక్షి దినపత్రికలో 'పెద్ద మోరీ.. పూడిక తొలగించరేమీ' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఇన్‌చార్జి కమిషనర్ జె.అరుణశ్రీ స్పందించారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి భారీ వర్షాలు పడకముందే పెద్ద మోరీలో పూడిక తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఎన్టీపీసీ యాజమాన్యం జేసీబీ సాయంతో పూడిక పనులను ప్రారంభించింది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన 'సాక్షి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజాపూర్‌ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించండి



మంత్రికి విన్నవిస్తున్న గ్రామస్తులు

రామగిరి: ఓసీపీ–2 బ్లాస్టింగ్‌లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మండలంలోని రాజాపూర్‌ను భూనిర్వాసిత గ్రామంగా ప్రకటించాలని మంత్రి శ్రీధర్‌బాబును గ్రామస్తులు కోరారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్‌లో మంగళవారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్యతో పాటు గ్రామస్తులు కలిసి సమస్యలు విన్నవించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, సీఎండీ బలరాం నాయక్‌తో మాట్లాడి గ్రామాన్ని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపడతామని, గ్రామస్తులు ఆందోళన చెందొద్దని, ప్రతీ ఒక్కరికి అండగా నిలుస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు కొమురయ్య తెలిపారు. గ్రామస్తులు పుల్లెల సతీశ్, మాటేటి రవి, కలవేని శ్రీకాంత్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• బోరు మోటారు అందజేత

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని విలేజి అంతర్గాం గ్రామంలో తాగునీటి బోర్ మోటార్ చెడిపోవడంతో గ్రామస్తులు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎనగంటి రాము, ఎనగంటి శ్యాం బ్రదర్స్ రూ.40వేల విలువ చేసే పంపుసెట్ కొనుగోలు చేసి మంగళవారం పంచాయతీ కార్యదర్శి పరశురాం, కారోబార్ సురేశ్‌కు అప్పగించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే గ్రామస్తులు తమ దృష్టికి వస్తే సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

• ఓదెలలో 13వేల రైతులకు రైతుభరోసా

ఓదెల: మండలంలో 13,956 మంది రైతులకు రైతుభరోసా పథకం నగదు జమయ్యిందని వ్యవసాయాధికారి భాస్కర్ మంగళవారం తెలిపారు. మిగతా రైతులకు రెండురోజుల్లో జమవుతాయని ఏవో పేర్కొన్నారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ధర్మారం: మండలంలోని దొంగతుర్తి శ్రీవేంకటేశ్వ స్వామి ఆలయం వద్ద జిల్లా కేంద్రానికి చెందిన చెందిన భూతగడ్డ సతీశ్ (36) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు. స్థానికులు, ఎస్సై లక్ష్మణ్ కథనం ప్రకారం జిల్లా కేంద్రానికి చెందిన సతీశ్ 20న దొంగతుర్తి శ్రీవేంకటేశ్వర ఆలయం వద్ద తాగిన మైకంలో తన ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేశాడు. తన వెంట ఉన్న పురుగుల మందు డబ్బా చూపిస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు ఘటన స్థలానికి చేరుకుని అతడిని ఆసుపత్రిలో చూపించి అక్కడి నుంచి కరీంనగర్ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించినట్లు ధర్మారం ఎస్సై పేర్కొన్నారు. మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

• చికిత్స పొందుతూ మహిళ..

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన అడ్వాల(అలియాస్ దుద్దిళ్ల) మల్లమ్మ (55) అనే మహిళ సోమవారం ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగి ఇంటి బయటకు వచ్చి వాంతులు చేసుకుంటుండగా గమనించిన వారు మల్లమ్మ భర్త మధునయ్యకు తెలిపారు. ఇంటికి వచ్చిన మధునయ్య 108 వాహనంలో పెద్దపల్లికి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ఓ ప్రవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మల్లమ్మ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధడుతోందని, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిందని భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కమాన్‌పూర్ ఎస్సై ప్రసాద్ పేర్కొన్నారు.

• నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జ్యోతినగర్: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం శతాబ్ది 9వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఎన్టీపీసీ రామగుండం శ్రీమయి హాలులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 320జీ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ లయన్ ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. 2025–26కు గాను ప్రెసిడెంట్‌గా కాసర్ల సురేందర్‌రెడ్డి, సెక్రటరీగా ఊర సమ్మిరెడ్డి, ట్రెజరర్‌గా ఊట్ల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా బాలసానిస్వామి గౌడ్, క్లబ్ మార్కెటింగ్ చైర్‌పర్సన్‌గా మాచిడి మహేందర్‌గౌడ్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా సురేశ్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌గా పైడా సాయి, చెరుకు బుచ్చిరెడ్డి, భరత్‌గౌడ్ ప్రమాణం చేశారు. లయన్స్ క్లబ్ బాధ్యులు వాసుదేవరెడ్డి, వెంకటేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

• బతుకమ్మ స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

ధర్మారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారు చిన్న చెరువు సమీపంలోని బతుకమ్మ స్థలాన్ని కబ్జా కోసం చదును చేయిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి, మాజీ ఉపసర్పంచు కనకం అంజయ్య, చేపూరి శేఖర్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి ఇన్‌చార్జి తహసీల్దార్ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. 30ఏళ్లుగా గ్రామానికి చెందిన మహిళలు బతుకమ్మ వేడుకల్లో భాగంగా చిన్న చెరువు వద్ద బతుకమ్మ ఆడుకుంటారని తెలిపారు. అయితే పెగడపల్లి మండలం రాజారాంపల్లికి చెందిన సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ స్థలాన్ని కబ్జాచేసే ప్రయత్నం చేస్తున్నాడని వారు ఆరోపించారు. రెండురోజుల క్రితం చదును చేస్తుండగా గ్రామస్తులమంతా వెళ్లి పనులు నిలిపివేసినట్లు వారు వివరించారు. అట్టి స్థలం కబ్జాకు గురికాకుండా వెంకటరెడ్డిపై, ట్రాక్టర్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



బహుమతి అందిస్తున్న ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి: విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు. జేఎన్టీయు కళాశాలలో మంగళవారం నిర్వహించిన క్రీడా దినోత్సవంలో ఆయన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ వీసీ అడిగిన వెంటనే బ్యాడ్మింటన్‌కు మూడు సింథటిక్ కోర్టులు, కబడ్డీకి సింథటిక్ రబ్బర్ మ్యాట్‌లు ఇచ్చినట్లు తెలిపారు. బాలుర హాస్టల్‌కు జిమ్ పరికరాలు వచ్చాయని, త్వరలోనే అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

కమాన్‌పూర్: మండల కేంద్రంలో కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో శిబిరానికి వచ్చిన 120 మందికి కంటి పరీక్షలు చేశారు. కంటి చికిత్స అవసరమైన వారిని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవలందిస్తామన్నారు. మండల కేంద్రాకి చెందిన డాక్టర్ విజయ్‌కుమార్ రూ.6600 అందజేయగా మచ్చగిరి రాము భోజన ఏర్పాట్లు చేశారు. ఎంపీడీవో లలిత, ఎస్సై కొట్టే ప్రసాద్, క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, కోలేటి మారుతి, బోనాల వెంకటస్వామి, సభ్యులు చెప్యాల సమ్మయ్య, గుమ్మడి అంజయ్య, బొజ్జ సాగర్ పాల్గొన్నారు.

సీపీఐ నగర కార్యదర్శిగా కనకరాజ్

గోదావరిఖని: సీపీఐ నగర కార్యదర్శిగా కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక భాస్కరరావు భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన నగర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈమేరకు కనకరాజ్ నగర కార్యదర్శిగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం ప్రకటించారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం




సన్మానిస్తున్న కర్రె సంజీవరెడ్డి

ఓదెల: ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పనిసుదర్శన్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మంగళవారం సన్మానించారు. మండలంలోని కొలనూర్‌లో అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమం అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిని ప్రత్యేకంగా అభినందించారు.

కార్మికులందరికీ కనీస వేతనం చెల్లించాలి

పెద్దపల్లిరూరల్: కార్మికులందరికీ కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేందుకు రూపొందించిన లేబర్‌కోడ్ చట్టాలను రద్దు చేయాలని కోరారు. జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు వెంకటస్వామి, సాగర్, అన్వేష్, మరియ, సుశీల, శంకర్, రాజయ్య, కొండయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మంథనిరూరల్: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతుభరోసా నిధుల విడుదలపై మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన రైతుభరోసాతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేశ్, ఏడీఏ అంజనీమిశ్రా, ఏవో నవ్య, టీజీఈఆర్సీ మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీంఖాన్, మాజీ ఎంపీటీసీ బీమిని వెంకటస్వామి పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

నూతన కార్మిక చట్టాలపై శిక్షణ



పర్సనల్ అధికారులతో జీఎం మధుసూదన్

గోదావరిఖని: నూతన కార్మిక చట్టాలపై ఆర్జీ–2 ఏరియా నర్గాంకర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో సింగరేణివ్యాప్తంగా ఉన్న పర్సనల్ అధికారులకు మంగళవారం శిక్షణ ప్రారంభమైంది. రెండు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. రీజియన్ సేఫ్టీ జీఎం ఎస్.మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విశాఖపట్నానికి చెందిన హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా ప్రముఖ న్యాయవాది వి.పార్వతీశం ఫ్యాకల్టీగా హాజరై నూతన కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. పర్సనల్ విభాగం అధికారులు లేబర్‌కోడ్స్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్పొరేట్ ఏజీఎం కార్పొరేట్ రాజేంద్రప్రసాద్, డీజీఎంలు అరవిందరావ్, ఎస్.రమేశ్, కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, సిమ్‌టార్స్ డీజీఎం విజయ్‌కుమార్, వివిధ ఏరియాల నుంచి వచ్చిన పర్సనల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో సింగరేణి కార్మికుడి కులం సరిచేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా వకిల్‌పల్లి మైన్‌లో ట్రామర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న గోదాల రవీందర్ కుమార్ కులం తప్పుగా నమోదైందని, దాన్ని సరిచేయాలని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి కందుకూరి రాజారత్నం కోరారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగంలో చేరిన సమయంలో గోదాల రవీందర్ కుమార్ కులం ఈపీఆర్ డాటాలో ఎస్సీ నేతకానిగా ఉందన్నారు. కంప్యూటరైజ్ వచ్చిన తర్వాత కంప్యూటర్ ఆన్‌లైన్‌లో కులం ఎస్సీ మాదిగగా నమోదు చేసినట్లు ఆయన ఆరోపించారు. వారి పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కులాన్ని సరిచేయాల్సిన బాధ్యత సింగరేణి అధికారులదేనన్నారు. కులం మార్చాలని నాలుగేళ్ల కిందట దరఖాస్తు చేసుకున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోకపోడంపై మండిపడ్డారు. సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్ సంబంధిత అధికారులు స్పందించి రవీందర్ కులం మార్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీ ముట్టడికి పిలుపునిస్తాం

గోదావరిఖని: ఆపరేషన్ కగార్‌ను ఆపకుంటే దేశ రాజధాని ఢిల్లీ ముట్టడికి పిలుపునిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం అన్నారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 28న జిల్లా కేంద్రంలో జిల్లా నాలుగో మహాసభ ఏర్పాటు చేశామన్నారు. మహాసభలకు ప్రజలు, కార్మికులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, గోసిక మోహన్, కనకరాజు, తాళ్లపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, మార్కపూరి సూర్య, తొడుపునూరి రమేశ్‌కుమార్, సిరిసిల్ల మల్లేశ్, పడాల కనకరాజు, ఎంఏ గౌస్, గంగారపు చంద్రయ్య, తిరుపతి, కరీం, జైపాల్‌రెడ్డి, జగన్, రాజయ్య, జీవన్ పాల్గొన్నారు.

రైతుభరోసాపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు



సుల్తానాబాద్‌లో ర్యాలీ



కాల్వశ్రీరాంపూర్: సంబరాల్లో సారయ్యగౌడ్



ధర్మారం: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ దామోదర్‌రావు, మండల అధ్యక్షుడు చిలుక సతీశ్

కాల్వశ్రీరాంపూర్: మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సదయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజమల్లు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరులో రైతుభరోసా సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ పాల్గొన్నారు.

జ్యోతినగర్: మేడిపల్లి రైతువేదికలో రైతు భరోసా వారోత్సవాలు జరుపుకున్నారు.

రామగుండం: అంతర్గాం జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రతినిధులు సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, మండల ఇన్‌చార్జి హన్మాన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తిరుపతిగౌడ్ ఉన్నారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రైతువేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను కాంగ్రెస్ ప్రతినిధులు, రైతులు వీక్షించారు.

ధర్మారం: మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, రైతులు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకుని టపాసులు పేల్చారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్‌చైర్మన్ సూర్యనారాయణ, రాజేశంగౌడ్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ మారుతి పాల్గొన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్‌రావు పాల్గొన్నారు.

ఎలిగేడు: ఎలిగేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ రైతువేదికల్లో రైతులు, అధికారులు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు.

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి, మైదంబండ, ముత్తారం రైతువేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగం వీక్షించారు.